విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్ టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలాల , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, జూలై 08 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 266


# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం : ప్రధాని మోదీ



**ఢిల్లీ** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ )పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని ) బ్రిక్స్ దేశాలుతీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్:** మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది. ప్రమాదవశాత్తూ మరణించిన సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో లో మహిళలు చేరుతున్నారు. ఇప్పటివరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేప థ్యంలో నే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు పొడగిస్తూతెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## మీకూ ఛానల్ ఉంది జాగ్రత్త

### బీఆర్ఎస్‌కు బండి సంజయ్ మాస్ వార్నింగ్



**జగిత్యాల, జులై 7:** సంస్థలపైబీఆర్ఎస్ శ్రేణులుదాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఏబీఎన్ మీద దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ కొడుకు అహంకారం తగ్గలేదన్నారు.వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.'నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్ హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని ఆంధ్రజ్యోతి నడిపింది. అప్పుడు ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు ఏబీఎన్ మద్దతు తెలిపింది. ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలి : సీఎం రేవంత్ రెడ్డి



**వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 7:** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు . మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## తెలంగాణ మహిళలకు మరో శుభవార్త



**హైదరాబాద్,** తెలంగాణలో మహిళల అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా తాజాగా మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో మహిళల సక్షేమానికి పెద్దపీట వేస్తూ కొత్త స్టాంపు డ్యూటీ చట్టాన్ని రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక రెవెన్యూ శాఖ ప్రక్షాళనపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఈ క్రమంలో గతంలో ఉన్న ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారు. ఇదే క్రమంలో తాజాగా మరొక సంచలన నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ సర్కార్ ముందుకు కదులుతోంది. ఈ కొత్త సవరణ బిల్లును రాబోయే శాసనసభ సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి ప్రకటించారు. కొత్త సవరణ బిల్లులో మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా వారికి స్టాంప్ డ్యూటీ తగ్గించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.అయితే ప్రస్తుతం పాత, కొత్త అపార్టుమెంట్లలోని ఫ్లాట్‌లకు స్టాంప్ డ్యూటీ ప్రస్తుతం ఒకే విధంగా ఉంది. పాత అపార్టు మెంట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీని తగ్గించే ఆలోచనలో ఉన్నామని మంత్రి ప్రకటించారు. దీనికి సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును తీసుకురావడానికి కార్యాచరణ మొదలు పెట్టామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లు , 26 ఆర్టికల్స్ ను సవరించే బిల్లను 2021లో శాసనసభ

## ఇస్రో చీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడిన శుభాన్షు శుక్లా



**బెంగుళూరు:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లా. భారతీయ అంతరిక్ష కేంద్రం చైర్మెన్ వీ నారాయణన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా ఐఎస్-ఎస్ వెళ్లిన విషయం తెలిసిందే. తన ఐఎస్ఎస్ ప్రయాణం సురక్షితంగా సాగేందుకు ఇస్రో సహకరించినట్లు శుక్లా చెప్పారు. జూలై 6వ తేదీన మధ్యాహ్నం వీ నారాయణన్‌తో శుక్లా సంభాషించినట్లు ఇస్రో తెలిపింది. శుక్లా ఆరోగ్య సమాచారం గురించి ఆసక్తిగా చైర్మెన్ అడిగి తెలుసుకున్నారు. స్పేస్ స్టేషన్‌లో జరుగుతున్న వివిధ రకాల శాస్త్రీయ పరిశోధనల గురించి కూడా ఆరా తీశారు. అన్ని పరిశోధనలు, కార్యక్రమాలకు చెందిన శుక్లా అనుభవాలను డాక్యుమెంట్ ఛేయాలని ఇస్రో చైర్మెన్ భావిస్తున్నారు. గగన్‌యాన్ ప్రోగ్రామ్ చేపడుతున్న నేపథ్యంలో శుక్లా అనుభవాలు ఉపయోగపడుతాయని ఇస్రో అంచనా వేస్తున్నది.

## తెలంగాణ ఇంజినీరింగ్ సీట్ల వివరాలు వచ్చేశాయ్.




**హైదరాబాద్, జులై 7:** తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఆదివారం సాయంత్రం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు, వాటిల్లో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 171 ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయని, వీటిల్లో 1,07,218 సీట్లు ఉన్నట్లు వెల్లడించింది. వీటిల్లో కన్వీనర్ కోటా కింద దాదాపు 70 శాతం సీట్లు అంటే 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రత్యేక జాబితాను విడుదల చేసింది.సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. ఇప్పటికే అడ్మిషన్ల కోసం 95,654 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నట్లు తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన తెలిపారు. 76,494 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరైనట్లు వెల్లడించారు.

## వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్, జులై 7:** వానల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రైతులకు వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాగల ఐదు రోజులపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, మంగళవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరి కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది .సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని, మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

## వారిపై దాడి చేశారో ఖబడ్దార్



**హైదరాబాద్, జులై 7:** మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ మూకలు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు పోలీసుల నంచి సమాచారం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. ప్రజలు ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదన్నారు. మీడియా సంస్థలపై గులాబీ శ్రేణుల దాడులు దుర్మార్గ మని వ్యాఖ్యలు చేశారు. మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదైనా తప్పుగా రాస్తే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.బీఆర్ఎస్ నేతలకు హెచ్చరిక ఇకపై మీడియా సంస్థలపై, అమాయక ప్రజలపై దాడులు చేశారో ఖబడ్దా ర్.. అంతు చూస్తామని హెచ్చరించారు. మీడియా సంస్థలను బీజేపీ గౌరవిస్తోందన్నారు. తమకు వ్యతిరేకంగా రాసినా, కథనాలు ప్రచారం చేసినా తప్పులుంటే సరిదిద్దుకుంటామని తెలిపారు. కావాలని తప్పుడు వార్తలు రాస్తే చట్ట, న్యాయపరంగా ముందుకు వెళతామే తప్ప దాడులు చేయబోమని చెప్పారు. ఎందుకంటే వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. 'మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్... టీ న్యూస్ అంతు చూస్తాం' అంటూ బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వార్నింగ్ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కార్‌కు అల్టిమేటం. .అలాగే.. పాతబస్తీ సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కట్టిన కాలేజీలో వేల మంది పిల్లలు చదువుతున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం.. అట్టడుగు పేదలకు ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీల్లో చదివే వాళ్ల జీవితాలే ముఖ్యమా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది మంది పేదల జీవితాలు పట్టవా అని మండిపడ్డారు. కష్టపడి చెమటోడ్చి ఇండ్లు కట్టుకున్న మధ్య తరగతి ప్రజలు లెక్కలేవా అంటూ ఫైర్ అయ్యారు.

## ఆ ఒక్క ఆలోచన ఇప్పుడు పవిత్ర కార్యక్రమంగా మారింది



**హైదరాబాద్** తన గత ఐదు పుట్టిన రోజులు వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దానికి కార్యక్రమమే కారణమని పేర్కొన్నారు. పుట్టిన రోజు నాడు పుష్పగుచ్ఛాల్ని వ్యతిరేకించాలన్న చిన్న ఆలోచనతో మొదలై.. ఇప్పుడు ప్రతి ఏడాది ఎదురుచూసే ఒక పవిత్రమైన కార్యక్రమంగా గిఫ్ట్ ఏ స్మైల్ మారిందని కేటీఆర్ అన్నారు. ఈ ప్రయాణంలో భాగమై తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.2020: కొవిడ్ కష్టకాలంలో ఆరో గ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. అందుకే కార్యక్రమం కింద తన మద్దతుదారుల సహకారంతో రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులకు 108 ఆంబులెన్స్‌లను అందజేశామని గుర్తు చేశారు. 2021లో 1400కి పైగా కస్టమ్ మేడ్ ట్రైవీల ర్స్‌ను అందజేశామన్నారు.2022లో ఎడ్యుకేషన్ మీద దృష్టిసారించామని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో 6 వేల సామ్‌సంగ్ ట్యాబ్‌లను విద్యార్థు లకు అందజేశామని పేర్కొన్నారు. దీనివల్ల నీట్/జేఈఈ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఇది తన జీవితంలో గుర్తుంచుకోదగిన సందర్భమని చెప్పారు .2023లో కూడా ఎడ్యుకేషన్‌పైనే మరింత దృష్టిసారించామని తెలిపారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని స్టేట్ హోమ్‌లో ఉంటున్న 116 మందికిపైగా ప్రతిభావంతులైన విద్యార్థులకుడెల్ ల్యాంటాప్‌లు అందించామని, కోచింగ్ విషయంలో పూర్తి మద్దతు అందించా మని పేర్కొన్నారు. 2024లో సిరిసిల్ల జిల్లాలో నేతన్నల ఆత్మహత్యలు పెరగడం తనను కలిచివేసిందని తెలిపారు. అందుకే ఆ నేతన్నల కుటుంబాలకు సాయం అందించేందుకు గత సంవత్సరం పూర్తిగా అంకితమిచ్చానని చెప్పారుఈ ఏడాది జీవితం, ఆశ మీద దృష్టి పెట్టాలని అనుకుంటున్నట్లుగా కేటీఆర్ వెల్లడించారు. గడిచిన 18 నెలల్లో సిరిసిల్ల జిల్లాలో 4910 కాన్పులు జరిగాయని తెలిపారు.జీవితానికంటే గొప్ప మార్పు మారేదైనా ఉంటుందా అని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఆ 4910 మంది తల్లులు, శిశువులకు కేసీఆర్ కిట్‌లు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారుపుట్టిన రోజు నాడు పుష్పగుచ్ఛాల్ని వ్యతిరేకించాలన్న చిన్న లోచనతో మొదలై.. ఇప్పుడు ప్రతి ఏడాది ఎదురుచూసే ఒక పవిత్రమైన కార్యక్రమంగా గిఫ్ట్ ఏ స్మైల్ మారిందని కేటీఆర్ అన్నారు.

# గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డు పనులకు మోక్షం

**-పెండింగ్ బిల్లుల చెల్లింపునకు డిప్యూటీ సీఎం హామీ**
**- శీఘ్రగతిన పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకి ఆదేశం**
**-మంత్రి భట్టి సానుకూల స్పందనతో గన్నేరువరం నేతల్లో ఆనందం**



**మానకొండూరుజూలై7మెదక్‌టుడే:**
గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు మార్గంలో డబుల్ రోడ్డ్ పనుల నిలిపివేతకు కారమమైన పెండింగ్ బిల్లుల చెల్లింపునకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకులతో సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో భట్టిని కలిసినప్పుడు ఈ మేరకు ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. రూ.71 కోట్లలో చేపట్టిన గుండ్లపల్లి-పొత్తూరు మార్గంలో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేయడంతో రోడ్డు పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు,వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, మరీ ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అవస్థలు పడాల్సి వస్తున్నదని వారు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ముందుగా కాంట్రాక్టర్ కు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క పెండింగ్ బిల్లుల విషయమై శాఖ అధికారులతో మాట్లాడి ఆ బిల్లుల చెల్లింపులు చేపట్టేందుకు సత్వర చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ విషయంలో ప్రతి పక్షాల అనవసర ఆందోళనలతో ఆ ప్రాంత ప్రజలు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బిల్లుల చెల్లింపులు చేపడుతున్నందున పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆదేశించారు.భట్టిని కలిసిన బృందంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లితోపాటు కాంట్రాక్టర్ కమాలొద్దీన్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జువ్వాడి మన్మోహన్ రావు, చింతల శ్రీధర్ రెడ్డి, బొడ్డు సునిల్, సంగు వేణు, బద్దం సంపత్ రెడ్డి, దుండు మల్లేశం, చింతలపల్లి నర్సింహారెడ్డి, బూర వెంకటేశ్, మాతంగి అనిల్, వరుకోలు వెంకట్, డాక్టర్ నర్సయ్య, తిరుపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూలై 07:**
జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు ,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, ఆసుపత్రి , పాఠశాల భవనాలు , ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**- మందకృష్ణ మాదిగ 60 వ జన్మదిన వేడుకలు**
**- ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి**





**చేగుంట జూలై 7 మెదక్ టుడే న్యూస్**
మహా జననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేగుంట మండలంలోని ఉన్న గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణలు అన్ని గ్రామాలలో విజయవంతం చేయడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేయడం జరిగింది. పారిశుద్ధ కార్మికులకు బెడ్ ప్యాకెట్లు పంచడం జరిగినది. మండల అధ్యక్షుడుకొలుపుల రామస్వామి మాదిగ మాట్లాడుతూ,,, మహా జననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గడిచిన 30 సంవత్సరాలుగా మాదిగల కోసం రాజ్యాంగం ద్వారా రావలసిన ఎస్సీ రిజర్వేషన్ల వాటాని ఏబిసిడి గ్రూపులుగా విభజన చేయాలని ఎన్నో పోరాటాలు చేసిన విషయం తెలిసిందే,,, ముక్క వోని దీక్షతో 30 ఏళ్ల పోరాటం ఫలితం ఏ బి సి డి మూడు గ్రూపులుగా వర్గీకరణ సాధించుకున్నాం, మాదిగల కోసం ఏర్పాటు చేసుకున్న మాదిగ దండోరా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మన జాతికి ఆత్మగౌరవం తీసుకొచ్చి పెట్టిన శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఉద్యమం ఇది మన మాదిగ జాతిలో ఉన్న మనందరి ఉద్యమం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి నేటికి 31 వ సంవత్సరం అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 వ పుట్టినరోజు నేడు మన మాదిగ జాతి బిడ్డలు మరియు బహుజనులందరి తరపున పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ప్రజాప్రతినిధులకు అన్ని పార్టీల నాయకులకు కుల సంఘాలకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలకు హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.సమాజంలోని అట్టడుగు వర్గాలకు వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్లతో పాటు రేషన్ బియ్యం కోటా పెంపుతో పాటు ప్రతి కుటుంబంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆరోగ్య శ్రీ పథకంతో పాటు పలు రకాల సంక్షేమ పథకాలను అధికారంలో లేకున్నా మాదిగ దండోరా ఉద్యమం పేరుతో సాగిన పోరాటంలో ఎన్నో ప్రయోజనాలు అణగారిన వర్గాల ప్రజలకు అందిన విషయం తెలిసిందే ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు గ్రామంలోని మాజీ ప్రజాప్రతినిధులకు సామాజిక వర్గాలకు సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేయడం జరిగింది, ఈ సమావేశంలో, మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి మాదిగ, కోశాధికారి బక్క సాయి బాబా మాదిగ, ప్రధాన కార్యదర్శి కాజీపూర్ వెంకన్న మాదిగ, మండల సలహాదారులు కోన్మండ శంకర్ మాదిగ,ఉపాధ్యక్షులు లీల రాములు మాదిగ, కార్యదర్శి మాందాపురం చిన్న ఎల్లం మాదిగ,జిల్లా నాయకులు కుక్కునూరు స్వామి మాదిగ, జిల్లా నాయకులు పట్నం బాల నరసింహులు మాదిగ జిల్లా నాయకులు వరిగంట అశోక్ మాదిగ ప్రచార కార్యదర్శి గూని శ్రీను మాదిగ కార్యదర్శి పెద్ద శ్రీకాంత్ రాజేశ్వర్ గొల్లపల్లి మైలారం స్వామి ఓరిగంటి నరేష్ బొల్లారం దాసు వరిగంటి ప్రవీణ్ వరిగంటి నరేష్ ఓరిగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాగతం పలికిన ఎమ్మెల్యే



గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ పర్యటన కి విచ్చేసిన సందర్భంగా నేడు వరంగల్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( నీట్)నందు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులి

# కౌన్సిల్ సమావేశంలో - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



**వరంగల్** హసన్పర్తి బస్టాండ్ నుంచి జయగిరి రోడ్ లో ఉన్న బాలికల డిగ్రీ కళాశాల మార్గంలో విద్యార్థినులు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న రాకపోకల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, రహదారిపై తగిన లైట్ల ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనను శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజుకి వ్యక్తపరిచాను.ఈ సమస్యపై గ్రీవెన్స్ సెల్ ద్వారా వరంగల్ మున్సిపల్ కమిషనర్ కి కూడా అధికారికంగా వినతిపత్రం అందజేశాము.అలాగే, హసన్పర్తి ఉమ్మడి స్మశానవాటిక అభివృద్ధి కోసం రూ.60 లక్షలు కేటాయించినందుకుమేయర్ కి, కమిషనర్కి, శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ నిధులు వరంగల్ నగర కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుండి మంజూరయ్యాయి. ప్రతి సోమవారం గతంలో వరంగల్ మున్సిపల్ గ్రీవెన్స్ సెల్‌లో పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పిస్తూ, వాటిని పరిష్కరించేలా అధికారులను కోరడం జరిగింది.

# పారిశుద్ధ కార్మికులపై తీసుకువచ్చిన 10వ నెంబర్ జీవోను దహనం చేసిన సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షురాలు బాలమని







**చేగుంట జులై 7 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మెదక్ జిల్లా సిఐటియు అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని చేయాలని చెప్పి మరొక జీవో తీసుకొని వచ్చినది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కుమ్మకు అయి ఇలా జీవలు తీసుకొస్తే కార్మికులు కాళ్ళ కింద వేసి తొక్కడనికి సిద్ధంగా ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు పిరియడ్లో అంగన్వాడీలతో పెట్టుకొని అధికారం రాకుండా ఇంటికి వెళ్లిపోయాడు.ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనాలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వడం లేదు. ఇప్పటికి గ్రామపంచాయతీ కార్మికులు ఇప్పటికి టైం కు జీతాలు ఇచ్చిన ముకాబులు లేదు ఇప్పటికి ప్రతి కార్మికుడికి 5వ తారీకు జీతం రావడం లేదు.ఖజానా లేదు అని చెబుతున్నారు వాళ్ళల్లో వాళ్ళు పంచాయతీలు పెట్టుకుంటున్నారు మరి కార్మికుల స్థితిగతులు తెలుసుకున్న పాపాన పోయిన లేరు ఈ గ్రామపంచాయతీ కార్మికులు గానీ మున్సిపల్ కార్మికులు గాని కాంట్రాక్టు కార్మికులు బోరున ఏడుస్తున్నారు నాలుగు నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వడం లేదు అని అన్నారు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, పారిశుద్ధ కార్మికులు గడ్డమీద సత్యనారాయణ సాయమ్మ పోచమ్మ లక్ష్మి లలిత మైసమ్మ నవీన్ ఆంజనేయులు శ్రీకాంత్ కృష్ణ పాల్గొనడం జరిగినది

# జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన



**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్ ఆవిష్కరిస్తున్నారు. అయితే ఆ పోర్టల్ ద్వార పౌరులు స్వయంగా జనగణనలో పాల్గొనవచ్చు. రెండు దశల్లో జరిగే జనాభా లెక్కింపులో ఆ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు జరగనున్నాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లలో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా లెక్కింపు అధికారులు పౌరుల డేటాను సేకరించనున్నారని అధికారులు తెలిపారు. దేశంలో తొలిసారి స్వీయ గణను విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండు దశల లెక్కింపులో స్వీయ గణన ఉంటుంది. హౌజింగ్ సెన్సెస్, పాపులేషన్ ఎన్యుమరేషన్ వేళ ఆ డిజిటల్ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది.జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్ నిర్వహించనున్నారు. టెక్నాలజీ ద్వారా తొలిసారి డేటాను సేకరించనున్నారు. దాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సెంట్రల్ సర్వర్‌కు చేరవేస్తారు. దీని వల్ల జనాభా లెక్కలకు చెందిన సమగ్ర డేటా తొందరగా అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. డేటా సెక్యూర్టీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డేటా సేకరణ, ట్రాన్స్‌మిషన్, స్టోరేజ్ వేళ ఎటువంటి భద్రతా లోపం జరగకుండా చూస్తున్నారు.హౌజ్‌లిస్టింగ్, హౌజింగ్ డేటాను ఏప్రిల్ ఒకటి, 2026 నుంచి సేకరించనున్నారు. ఆ తర్వాత రెండో దశ ఫిబ్రవరి 1, 2027న ప్రారంభం అవుతుంది. రెండో దశలో జనాభా గణన జరుగుతుంది. వచ్చే ఏడాది సేకరించబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా జరగనున్నట్లు అధికారులు చెప్పారు. దేశంలో జనాభా లెక్కలు చేపట్టడం ఇది 16వ సారి అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి లెక్కిస్తున్నారు. జూన్ 16వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

# ఉజ్జయిని మహాకాళి ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక చేగుంటలో



**చేగుంట జులై 07 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంలోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి నూతన ఆలయ కమిటీ చేగుంట అన్ని కుల సంఘాల గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఉసికే శ్రీనివాస్,ముఖ్య సలహాదారులుగా మాసుల శ్రీనివాస్, మంచికట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరణం గణేష్ రవికుమార్,సింధూరి ఉదయభాస్కర్, అయిత పరంజ్యోతి ప్రధాన కార్యదర్శిగా చిట్టబోయిన వెంకటేశం, కార్యదర్శులుగా సంద్రగు స్వామి, దుంపల రాజు కోశాధికారులుగా గడ్డమీద బాలేష్, సంద్రగు సతీష్ కార్యవర్గ సభ్యులుగా పులబోయిన రఘుపతి, గొల్ల సత్యనారాయణ, సంద్రగు రవి, సంద్రగు శ్రీనివాస్, మురాడి లక్ష్మణ్,చిట్టబోయిన రఘుపతి, దుర్గం పవన్,చింతల సిద్దిరాములు, సంద్రగు చిన్న నర్సింలు,తలారి లింగం, చింతల భూపాల్,పులబోయిన రవి,శివకుమార్, కూన సంతోష్, సోమ సురేష్, మురాడి స్వామి,కటికే శ్రీనివాస్,కూన సంతోష్,అన్నం రవి,మేర శ్రీనివాస్, మ్యాకల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# బీఆర్ఎస్ శాంతియుత నిరసనను అడ్డుకున్న పోలీసులు



**ములుగు** జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యానికి ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేశ్ మృతి పట్ల శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.ప్రశ్నించే గొంతుకలపై దాడులకు నిరసనగా, పాత్రికేయులపై భౌతిక దాడులకు వ్యతిరేకంగా శాంతియుత వాతావరణంలో నిరసన తెలిపేందుకు బయలుదేరిన ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, వై.సతీశ్ రెడ్డి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులను సోమవారం నాడు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ములుగులో మంత్రి సీతక్క, వారి అనుచరులు చేస్తున్న ఆగడాలు శ్రుతి మించుతున్నాయని ఆరోపించారు. మంత్రి సీతక్క దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి అంటూ హితువు పలికారు.

# పారిశుధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం



**బేగంపేట, జూలై 7:** పారిశుధ్య నిర్వహణలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకలకమైనదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్‌లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించగలరని అన్నారు. కార్మికులు పారిశుధ్య విధుల నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.

# ప్రజావాణి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**భువనగిరి కలెక్టరేట్, జులై 07 :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సిబ్బందికి సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి సమస్యలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారాలు చూపాలన్నారు. సోమవారం నాటి ప్రజావాణిలో 48 అర్జీలను స్వీకరించగా అందులో రెవెన్యూ శాఖకు- 34, పంచాయతీ శాఖకు-5, వ్యవసాయ శాఖకు-2, గ్రామీణాభివృద్ధి శాఖకు-2, హౌసింగ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపాలిటీ, జిల్లా సంక్షేమ శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చినట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, బడిబాట, వన మహోత్సవం, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్షించి మాట్లాడారు.జిల్లాలో మొదటి విడతలో గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంకా పునాది తీసుకోని వారిని త్వరగా తీసుకునేలా మండల తాసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్‌మెంట్ తీసుకున్న వారికి ప్రతి సోమవారం రూ. లక్ష వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగిందని, చాలా మంది ప్రైవేట్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పొందుతున్నట్లు తెలిపారు.వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మొక్కలు నాటిన తర్వాత, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా మొక్క నాటిన వారిపై ఉందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్‌లు, మహిళా శక్తి క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 10 గంటల పని జీఓని రద్దు చేయాలి




**చండూరు, జూలై 07 :** రోజుకు 10 గంటల పని విధానానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ జీఓ నంబర్ 282 జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ చండూరు మండల కేంద్రంలో జీఓ ప్రతులను ప్రజా సంఘాల నాయకుడు బండ శ్రీశైలం నేతృత్వంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయాన్ని కార్మిక వర్గం, ఉద్యోగ వర్గాలు, ప్రజా సంఘాలు, ప్రజలు వ్యతిరేకిస్తూ ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ సర్కార్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా పయనిస్తుందన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి, కట్టు బానిసలుగా మార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెగ ఆరాటపడుతుందని విమర్శించారు.

# స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్** పోలీసులు స్వర్ణకారులను వేధించడం మానుకోవాలని ఎమ్మెల్సీ కవితఅన్నారు. కేసులకు భయపడి స్వర్ణకా రులు ఆత్మహత్య లుచేసుకోవద్దని కోరారు. బంగారం వృత్తి చేసుకునే వారికి సర్కారు రుణాలు ఇవ్వాలని, కార్పొరేట్ సంస్థల తో పోటీపడేలా విశ్వకర్మలకు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న స్వర్ణకా రుల ఆత్మహత్యలు కలిచి వేస్తున్నాయని కవిత ఆవేదన వ్యక్తంచేశారు. విశ్వకర్మ వృత్తుల వారు యావత్ దేశానికే ఊపిరి పోస్తున్నారని, కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఆయా వృత్తులకు ఆదరణ తగ్గిపోయిందని అన్నారు. క్రమేణ వృత్తిపని చేస్తున్న వారికి ఉపాధి లేకుండా పోతోందని, వారి జీవనం నడవడమే ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు.మన దేశంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, నగలను ఎంతో పవిత్రంగా చూస్తారని, కేవలం స్వర్ణకారులే కాకుండా ఇతర కులాల వారు కూడా ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నారని, మహిళగా మెట్టెలు, మంగళసూ త్రాలు చేయించాలంటే స్వర్ణకారుడి దగ్గరికి వెళ్తామే తప్ప పెద్దపెద్ద షాపులకు వెళ్లమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారతీయులు పవిత్రంగా భావించే బంగారు, వెండి ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు.దొంగ బంగారం కొన్నారని పోలీసులు స్వర్ణకారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఆ బంగారం అమ్మిన దొంగలను మాత్రం పట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక కొందరు స్వర్ణకారులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. తాను నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకున్నానని గుర్తుచేశారు.స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్న 411 చట్టానికి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని, ఏపీలోనూ 411 చట్టం కింద కేసులు పెట్టి స్వర్ణకారులను వేధిస్తున్నారని కవిత తెలిపారు. ఎమ్మెల్సీగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, బీసీల కోసం ఉద్యమిస్తున్న నాయకురాలిగా ఈ చట్టం సవరణ కోసం పోరాడుతానని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చినట్టుగానే స్వర్ణకారులతోపాటు అన్ని చేతివృత్తిదారులను ఆదుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. అప్పుడే చేతివృత్తులవారు కార్పొరేట్ సంస్థలతో ధీటుగా నిలబడగలుగుతారని కవిత అన్నారు. కొందరు పోలీసుల పేరు చెప్పి స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. అలాంటి నకిలీ పోలీసులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లేదా సమీపంలోని నాయకులను ఆశ్రయించాలని సూచించారు. అంతే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని చెప్పారు. ఒక సోదరిగా మిమ్మల్ని కోరుతున్నానని, ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు.

# వాళ్ల పౌరసత్వం గల్లంతవుతుంది

## బీహార్‌లో ఓటర్ లిస్టు సవరణపై అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్** : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ లిస్టు ను సవరించాలని నిర్ణయించడంపై ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అసహనం వ్యక్తం చేశారు.తాను ఓటర్ జాబితా సవరణకు వ్యతిరేకంగా కాదని, కానీ ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు జాబితాను సవరించాలనుకోవడం సముచితం కాదని అన్నారు. ప్రజలకు కొంత సమయం ఇస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. బీహార్ ఓటర్ లిస్టు సవరణపై తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి వెళ్లిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సవరించే ఓటర్ జాబితాలో 15 నుంచి 20 శాతం మంది పేర్లు గల్లంతైనా వాళ్లు కేవలం తమ ఓటు హక్కును మాత్రమే కోల్పోరని, తమ పౌరసత్వాన్ని కూడా కోల్పోతారని అసదుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజల జీవనానికి సంబంధించిన సమస్య అని అన్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలో ఓటర్ జాబితాను సవరించడం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల సంఘంతీరుతో బీహార్ పౌరులు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని, ఎలాంటి సమస్యలు ఎదురుకానున్నాయనే విషయాన్ని తాను ఎన్నికల సంఘం దృష్టికి తేదలుచుకున్నానని, అందుకే ఇక్కడికి వచ్చానని ఒవైసీ చెప్పారు

# ఆస్పత్రుల్లో అవసరమైన అన్ని మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి



**హైదరాబాద్:** కొత్త టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ త్వరగా కొనుగోలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ) అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. తెలంగాణ సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనరసింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడారు.డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫర్నీచర్ కొనుగోలు చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ నిర్దేశించారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీలని అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వీవీపీ కమిషనర్, డీహెచ్‌ను అడిగారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు మంత్రి దామోదర రాజనరసింహ. ఆయా ఆస్పత్రుల్లో ఉన్న ప్లేట్‌లెట్ సపరేషన్ మిషన్లు మంచిగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు. టీ డయాగ్నస్టిక్స్ హబ్స్‌లో అన్నిరకాల టెస్టులు, స్కాన్లు చేయాలని మంత్రి నిర్దేశించారు. ఒక్క టెస్టు కోసం కూడా పేషెంట్‌ను బయటకు పంపించొద్దని, ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించాలని, 24 గంటల్లోగా రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లోనూ బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్ఐ మిషన్ల కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు.

# మంత్రి పదవిపై దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఛాలెంజ్‌ని మాజీ మంత్రి కేటీఆర్ స్వాగతించాలి కానీ వక్రీకరించడం మంచిది కాదని హితవు పలికారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ అంతర్గత సమస్యలు పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. ఛానల్ ఫాలో అవ్వండిచాలామంది బీజేపీ బీసీ నేతలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవికోసం ప్రయత్నం చేసినా ఓసీకి ఇచ్చారని చెప్పుకొచ్చారు దానం నాగేందర్. బీజేపీ నేతలు ఇంకా ఊహల్లోనే ఉన్నారని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్‌కి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పేరుకే పసుపు బోర్డు ఉందని.. దానికి కనీసం ఆఫీస్ కూడా లేదని విమర్శించారు. తన మంత్రి పదవి అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తోందని దానం నాగేందర్ పేర్కొన్నారు.ఢిల్లీకి దానం నాగేందర్..అయితే.. దానం నాగేందర్ ఇవాళ(సోమవారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీ అగ్ర నేతలను ఎమ్మెల్యే కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరనున్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు మంత్రి పదవులను ఇటీవల ఏఐసీసీ హై కమాండ్ భర్తీ చేసింది. మిగిలిన పదవులను కూడా భర్తీ చేయడానికి హై కమాండ్ కసరత్తు చేస్తోంది. ఈ సారి భర్తీ చేసే మంత్రి పదవుల్లో బీసీలు, ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని ఆ సామాజిక వర్గాల నేతలు కోరుతున్నారు. అయితే అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనని కాంగ్రెస్ నేతలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం : రాంబాబు




**నల్లబెల్లి,జులై 07 :** కొమురయ్య జీవితం కార్మిక వర్గానికి అంకితం అని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు అన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించిన కార్మిక ఉద్యమ నాయకుడు గుండెబోయిన కొమురయ్య సంతాప సభ బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన నర్సంపేట పట్టణ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అనేక సమ్మెలు, పోరాటాలు నిర్వహించిన కొమురయ్య జీవితం ఈ తరం కార్మిక నాయకులకు ఆదర్శమన్నారు.ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఇప్పుడు కార్మిక వర్గ హక్కుల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడమే నిజమైన నివాళులు అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.%రి% రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానం తీసుకురావడానికి జీవో నెంబర్ రెండును తీసుకోవచ్చిందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అమాలి శ్రీనివాస్, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపెల్లి మునీశ్వర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిఐటియు జిల్లా నాయకులు హనుమకొండ శ్రీధర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, రిక్షా యూనియన్ గౌరవాధ్యక్షులు మేడిద శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర సభ్యులు గద్దం సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, గాండ్ల రాములు మంద మల్లయ్య,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ వియర్ వెల్ దుస్తుల షోరూమ్ ముందే ఓనర్ కాల్చివేత




**న్యూఢిల్లీ:** పంజాబ్‌లో ఇవాళ షాకింగ్ మర్డర్ ఘటన జరిగింది. అబోహర్ సిటీలో న్యూ వియర్ వెల్ షోరూమ్ ఓనర్ సంజయ్ వర్మను కాల్చి చంపారుల. ఉత్తర భారతంలో న్యూ వియర్ వెల్ కంపెనీ దుస్తులకు పేరున్నది. అయితే ఇవాళ పట్టపగలే ఈ ఘటన చోటుచేసుకున్నది. స్వంత షోరూమ్ ముందే అతన్ని హతమార్చారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం ముగ్గురు వ్యక్తులు మోటర్‌బైక్‌పై వచ్చి .. షోరూమ్ ముందే వర్మపై ఫైరింగ్‌కు పాల్పడ్డారు. ఆ తర్వాత అక్కడ నుంచి పరారీ అయ్యారు.పరారీ అయిన దుండగులు కొంత దూరం పరుగు తీసి ఆ తర్వాత ఓ మోటర్‌సైకిల్‌ను ఎత్తుకెళ్లారు. షాపు నుంచి బయటకు రాగానే వర్మపై కాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పుల శబ్దం వినబడగానే.. స్థానిక షాపుఓనర్లు, పాదచారులు భయంతో పరుగులు తీశారు. క్రిటికల్ కండీషన్‌లో వర్మను ఆస్పత్రికి తరలించారు. కానీ అతను మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. షూటింగ్‌కు పాల్పడి పరారీ అయిన అనుమానితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.నిందితులను పట్టుకునేందుకు సీసీటీవీ ఫూటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుల్ని పట్టుకోనున్నట్లు చెప్పారు. ఏ ఉద్దేశంతో హత్య చేశారో ఇంకా తెలియరాలేదు. ఉత్తర భారత దేశంలో న్యూ వియర్ వెల్ కంపెనీకి ప్రత్యేక పేరున్నది. ఆ షాపు కస్టమర్లలో ఎక్కువగా సివిల్, పోలీస్, జుడిషియల్ ఆఫీసర్లు ఉన్నారు. వర్మహత్య నేపథ్యంలో స్థానిక మార్కెట్‌ను ఇవాళ బంద్ చేశారు.

# నల్లబెల్లిలో యూరియా కోసం బారులు తీరిన రైతులు



**నల్లబెల్లి, జూలై 07:** నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం రైతులు బారులు తీరారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పాటు రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయకపోవడం ఏమైనా చర్య అని రైతులు వాపోతున్నారు. ఒక్కో బస్తాకు ఒక నానో యూరియాను కట్టబెడుతూ రైతులను ముప్పతిప్పలు పెడుతున్నారని దుమ్మెత్తి పోస్తున్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు యూరియా కొరత రాలేదని నేడు వ్యవసాయ పనులన్నీ పక్కనపెట్టి ఎరువుల దుకాణాల ఎదుట నిలబడిన ఒక్క బస్తా యూరియా కూడా లభించడం లేదని చిన్న తండా కు చెందిన మహిళ రైతు అజ్మీర విజయ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పాటు కనీసం అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న తమకు యూరియా అందించకపోవడం పట్ల రేవంత్ సర్కారు పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మిషన్ భగీరథ నీటిలో వానపాములు.



**నర్సాపూర్:** గత ప్రభుత్వ పథకాల కొనసాగింపులో కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేస్తున్నది మరొకటి. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ప్రతి పనిని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేసే మిషన్ భగీరథను కూడా గాలికొదిలేసింది. ఉన్నతాధికారుల అజమాయిషీ లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా కొనసాగుతున్నది. నర్సాపూర్ మున్సిపాలిటీలో ని రెండో వార్డులో సరఫరా చేసిన భగీరథ నీటిలో వానపాములు (ఎర్రలు) దర్శనమిస్తున్నాయి. వానపాములతోపాటు ఇసుక రావడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం, అధికారులు ఓవైపు అవగాహన కల్పిస్తుంటే, మిషన్ భగీరథ తాగునీటిలో వానపాములు రావడం విడ్డూరంగా ఉందంటున్నారు కాలనీవాసులు. శుభ్రమైన నీటిని అందివ్వకుండా ప్రజారోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు మండిపడుతున్నారు. కలుషితమైన నీటిని తాగడం వలన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, ఇప్పటికైనా మిషన్ భగీరథ ద్వారా శుభ్రమైన నీటిని అందివ్వాలని కాలనీవాసులు చెన్నయ్య తదితరులు కోరుతున్నారు.

# దారుణం.. రైలు బోగీలో మహిళపై సామూహిక అత్యాచారం ఆపై రైలు పట్టాలపై పడేసి..!




**హర్యానా** ఆమె వివాహిత మహిళ. భర్తతో గొడవపడి బయటికి వెళ్లింది. రాత్రి రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా కూర్చున్న ఆమెను ఓ వ్యక్తి రైలు బోగీలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అతని ఇద్దరు స్నేహితులు అక్కడికి వచ్చి వాళ్లు కూడా అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత నిస్సహాయ స్థితిలోకి వెళ్లిన మహిళను సోనిపట్‌కు తీసుకెళ్లి రైలు పట్టాలపై పడేసి పారిపోయారు. రైలు కాలు పైనుంచి పోవడంతో ఆమె కాలు తెగిపోయింది. హర్యానా లోని పానిపట్ లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. పానిపట్‌కు చెందిన మహిళ ఈ నెల 24న భర్తతో గొడవ పెట్టుకుని బయటికి వెళ్లింది. గతంలో కూడా ఇలాగే వెళ్లి మరుసటి రోజు తిరిగి రావడంతో అతడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అయితే రెండు రోజులైనా రాకపోవడంతో జూన్ 26న ఖ్విల్లా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సదరు మహిళ కోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు జూలై 6న (ఆదివారం) పోలీసులకు ఆమె ఆచూకీ లభ్యమైంది. కాలు కోల్పోయి సోనిపట్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆదివారం స్పృహలోకి వచ్చి జరిగిన దారుణం గురించి వెల్లడించింది.తాను భర్తతో గొడవ తర్వాత పానిపట్ రైల్వేస్టేషన్‌కు వెళ్లి కూర్చున్నానని, అక్కడికి ఓ వ్యక్తి మీ భర్త పంపించాడని చెప్పి వచ్చాడని, ఇంటికి తీసుకెళ్తానని చెప్పి ఓ ఖాళీ రైలుబోగీలోకి తీసుకెళ్లాడని, అక్కడ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆపై మరో ఇద్దరిని పిలిపించి అత్యాచారానికి పాల్పడ్డారని, వాళ్లతో పెనుగులాడి తాను అలసిపోయానని, నిస్సహాయ స్థితిలో తనను సోనిపట్‌కు తీసుకెళ్లి రైలుపట్టాలపై పడేసి పారిపోయారని, రైలు కాలుపై నుంచి వెళ్లడంతో తను కాలు కోల్పోయానని, ఆ తర్వాత ఏం జరిగిందో తనకు తెలియదని, స్పృహ వచ్చేసరికి ఆస్పత్రిలో ఉన్నానని ఆమె చెప్పారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్




**అగర్తల:** త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ (టీఎంపీ) ఎమ్మెల్యే రంజిత్ దేవ్‌బర్మ శనివారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ చీఫ్ ప్రద్యోత్ కిషోర్ మాణిక్య దేవ్‌బర్మ గవర్నర్ ఇంద్రసేన రెడ్డితో ఆదివారం సమావేశం కావడం కలకలం రేపింది. మాజీ సీఎం, బీజేపీ ఎంపీ బిప్లావ్ కుమార్ దేబ్ టీఎంపీ చీఫ్‌ను కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు వెల్లువెత్తాయి.కాగా, 2024 మార్చిలో సంతకం చేసిన త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడంలో పురోగతి లేకపోవడం, అక్రమ చొరబాట్లపై తగిన చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వలసదారులకు సంబంధించి హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత టీఎంపీలో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని యోచిస్తున్నది.మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకుగాను టీఎంపీ తొలిసారి ఒంటరిగా 42 స్థానాల్లో పోటీ చేసింది. 13 సీట్లు గెలిచింది. బీజేపీ, ఐపీఎఫ్టీ కూటమి కలిసి పోటీ చేశాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ 31 కంటే ఒక స్థానం అదనంగా 32 సీట్లలో బీజేపీ, ఐపీఎఫ్టీ ఒక స్థానంలో విజయం సాధించాయి.

# నాలుగు సార్లు ఓడిపోయాడు



**హైదరాబాద్** ఏటా ఆషాఢ మాసంలో వచ్చే బోనాల పండుగ అంటే హైదరాబాద్ నగర ప్రజలకు సంబరమే. నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో నగర ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి.. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వేడుకల్లో పాల్గొంటారు. అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ వేడుకల్లో అమ్మవారికి నైవేద్యాలు, జాతరలు, రథం బండ్ల ఊరేగింపులు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ఆషాఢ మాసం అంతా ఎటు చూసినా పండుగ వాతావరణమే. ఈ నేపథ్యంలో హైదరాబాద్–నాంపల్లి నియోజకవర్గంలోని 81 మందిర్ కమిటీలకు బోనాలు పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో పలు ఆసక్తికర సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఆ పూర్తి వివరాలు తెలుసుకుందాం..నాంపల్లి నియోజకవర్గంలో బోనాలు పండుగ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్సీ దయానంద్, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ నాయకత్వంలో 81 మందిర్ కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్, పార్టీల సహకారంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అట్టడుగు స్థాయిలో సాంస్కృతిక సామరస్యం, పండుగ వాతావరణాన్ని పెంపొందించే దిశగా సాగుతోందని నేతలు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం సంప్రదాయాన్ని, ప్రజల సంక్షేమాన్ని పరిరక్షించే విధంగా ఈ బోనాల పండుగ వేడుకలు నిర్వహించే క్రమంలో నగర ప్రజలకు ఎలాంటి అవసరాల్లోనైనా పార్టీల పరంగా కాకుండా పాలనాపరంగా అండగా నిలిచేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు.ఇదంతా ఇలా ఉండగా.. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇద్దరి నేతలను ఒకటి చేసినట్లుగా కనిపించింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకున్నాయి. నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ నాంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ, ఎప్పుడు ఎదురుపడినా గొడవలు చోటు చేసుకునేవి. ఇద్దరు నేతలకు ఒకరిపై మరొకరికి విమర్శలు చేసుకునే పరిణామాలే కనిపించేవి. అలాంటిది తాజా సంఘటనలో ఇద్దరూ నేతలు ఒకే వేదికని పంచుకోవడం, పక్కపక్కనే ఉన్నా ఎలాంటి విమర్శలకు తావు ఇవ్వకుండా పరస్పరం ఒకరినొకరు సామరస్యంగా ఉండడం కొత్తగా అనిపించింది.నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ చెక్కులు పంపిణీ చేస్తున్న క్రమంలో తనతో పాటుగా ఫిరోజ్ ఖాన్ చేతుల మీదుగా కావాలనే ఇప్పించడం విశేషం.

# నేను పాక్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను



**ముంబై** 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా అరెస్టైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది.ఢిల్లీలోని తీహార్ జైలు లో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు కూడా అంగీకరించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు.కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హెూటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు సాగిన నరమేధంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

# కేంద్ర మంత్రిని కాదు, నా వద్ద నిధులు కూడా లేవు : హిమాచల్‌లో వరదలపై కంగనా రనౌత్ వ్యాఖ్యలు



**హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ం** గత కొన్ని రోజులుగా కుండపోత వర్షాలు అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ వర్షాలకు మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది.ఈ సందర్భంగా మండి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాన్ని బాలీవుడ్ నటి, మండి నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ సందర్శించారు. జిల్లాలోని తునాగ్‌లో వరద బాధితులతో మాట్లాడారు. అనంతరం జిల్లాలో తాజా పరిస్థితిపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా విపత్తు సహాయక చర్యలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కేంద్ర కేబినెట్‌లో లేనని, తన వద్ద నిధులు కూడా లేవని పేర్కొన్నారు.'నేను కేంద్ర మంత్రివర్గంలో లేను. నా దగ్గర విపత్తు సహాయానికి నిధులుకూడా లేవు' అంటూ కంగన వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు తాను అన్ని ప్రయత్నాలు చేస్తున్నానని ఈ సందర్భంగా కంగన తెలిపారు. విపత్తుల సమయంలో మండి ప్రజలకు ఎంపీ అందుబాటులో లేరంటూ కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ పర్యటన ఆసక్తికరంగా మారింది. భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం..భారీ వర్షాలు, విరిగి పడుతున్న కొండ చరియలు, ఆకస్మిక వరదలతో హిల్ స్టేట్ హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. 19 క్లౌడ్ బరస్ట్‌లు 16 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి . ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది.వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 78కి పెరిగినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇందులో వర్ష సంబంధిత ఘటనల్లో 50 మంది ప్రాణాలు కోల్పోగా.. రోడ్డు ప్రమాదాల్లో 28 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. 'హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల కారణంగా సంభవించిన ఘటనల్లో జులై 6 నాటికి మొత్తం మరణించిన వారి సంఖ్య 78కి చేరుకుంది' అని వెల్లడించింది. ఇక ఈ వర్షాలు, వరదల కారణంగా 37 మంది గల్లంతయ్యారు. వారి కోసం సహాయ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మరోవైపు 115 మంది గాయపడ్డారు. ఈ విపత్తు కారణంగా దాదాపు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచాన వేస్తోంది. భారీ వర్ష సూచనమరోవైపు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడి భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అదేవిధంగా జులై 8, 9 తేదీల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. సిర్మౌర్, కాంగ్రా, మండి.. ఈ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ ఇచ్చింది. సిమ్లా, సోలన్, హమీర్‌పూర్, బిలాస్‌పూర్, ఉనా, కులు, చంబా.. ఈ ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు




**అమెరికా** టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. తాజాగా కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ సదస్సు వేళ కీలక హెచ్చరికలు చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు తప్పవని హెచ్చరిం చారు. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంబి స్తున్నాయని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఉండవు' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చిరకలు రావడం సంచలనంగా మారింది.బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..